# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 10- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 300 | పేజీలు 07 | వెల : 6/-


## చిరంజీవికి పద్మ విభూషణ్ ప్రదానం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మెగాస్టార్ చిరంజీవి, అలనాటి నటి వైజయంతిమాల బాలి గురువారం రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 90 ఏళ్ల వైజయంతిమాల బాలి పద్మ విభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఎం ఫాతీమా బీవీ, బాంబే సమాచార్ వ్యవస్థాపకుడు హొర్ముస్‌జీ ఎన్ కామాబిజెపి నాయకుడు ఓ రాజగోపాల్, లడఖ్ ఆధ్యాత్మిక గురువు తోగ్‌దన్ రిన్‌పోచే(మరణానంతరం), తమిళ నటుడు కెప్టెన్ విజయకాంత్(మరణానంతరం), గుజరాతీ వార్తాపత్రిక జన్మభూమి గ్రూపు ఎడిటర్, సిఇఓ కుందన్ వ్యాస్‌కు పద్మ భూషణ్ పురస్కారాల ప్రదానం జరిగింది. ఫాతీమా బీవీ, విజయకాంత్, రిన్‌పోచే తరపున వారి కుటుంబ సభ్యులు రాష్ట్రపతి నుంచి అవార్డులు స్వీకరించారు. ఈ ఉత్సవానికి ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తదితర ప్రము ఖులు హాజరయ్యారు. దేశానికి చెందిన అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పేరిట మూడు విభాగాలలో ప్రభుత్వం అందచేస్తుంది. భిన్న రంగాలకు చెందిన వ్యక్తులకు వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులను అందచేస్తారు. కళలు, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, వాణిజ్య, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, సివిల్ సర్వీసులు తదితర వివిధ రంగాలకు చెందిన వ్యక్తులకు వారు చేసిన సేవలకు గుర్తింపుగా పద్మ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం నాడు ఈ అవార్డులను ప్రభుత్వం ప్రకటిస్తుంది. 2024 సంవత్సరానికి 132 మందికి పద్మ అవార్డులను అందచేయడానికి రాష్ట్రపతి ఆమోదించారు. వీటిలో 5 పద్మ విభూషణ్, 17 పద్మ భూషణ్ , 110 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి.

## రాజ్యాంగం సామాన్యుల గొంతుక

- మెదక్ జిల్లాలో కాంగ్రెస్ జనజాతర సభ
- కులగణనతో రిజర్వేషన్లు పెంచుతాం..
- రాజ్యాంగాన్ని కాపాడడమే మన లక్ష్యం రాహుల్ గాంధీ
- కేసీఆర్.. బుద్ధి తెచ్చుకో : సీఎం రేవంత్ రెడ్డి
- మీ ఇంటి బిడ్డలా అందుబాటులో ఉంటా : నీలం మధు





టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎవరూ కలలో కూడా ఊహించనటువంటి విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ప్రకటన చేశారు. ఇటువంటి పని ఇప్పటివరకు ఎక్కడా ఏ ప్రభుత్వం చేయలేదని తాము ప్రారంభించాక ప్రపంచంలోని మిగతా దేశాలు ఇదే కార్యక్రమాన్ని అనుసరిస్తాయని తెలిపారు. ఇవాళ మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలందరి జాబితాను రూపొందించి వారి కుటుంబంలోని మహిళల బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ. లక్ష చొప్పున ఈ నగదును విడతల వారీగా ప్రతి నెల రూ.8,500 వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. మొట్టమొదట రైతు రుణమాఫీ చేయడంతో పాటు.. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.

### కులగణనతో రిజర్వేషన్లు పెంచుతాం..

రాజ్యాంగంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని, ఇందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించి అన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. కానీ తాము కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ పేర్కొన్నారు. తెలంగాణలో ఆగస్టు 15 వరకు రైతుల రుణమాఫీ చేయబోతున్నామని, ఇక్కడ రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ టీమ్ పని చేస్తున్నదని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ కుట్రను తాము అడ్డుకుంటామన్నారు. జూన్ 4 ఇండియా కూటమి అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.

### కేసీఆర్.. బుద్ధి తెచ్చుకో : సీఎం రేవంత్ రెడ్డి

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ వాళ్లకు రాముడు, హనుమాన్ జయంతి గుర్తుకు వస్తాయని, మరొకరికి బతుకమ్మ గుర్తుకు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం బిచ్చగాళ్ల మాదిరిగా శ్రీరాముడిని, హనుమంతుడిని వాటుకుంటున్న బీజేపీ వాళ్లను ఆ దేవుడు కూడా క్షమించడని ఫైర్ అయ్యారు. కేసీఆర్ బస్సు యాత్ర చూస్తుంటే 'తిక్కలోడు తిరునాళ్లకు వెళ్తే ఎక్కడానికి దిగడానికే సరిపోయింది' అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిపై కేసీఆర్ ఏదేదో మాట్లాడారట.. కేసీఆర్ వయసు మీద పడింది.. ఇకనైనా బుద్ధి తెచ్చుకో అని సూచించారు. బలహీన వర్గాల నుంచి వచ్చిన నీలం మధును గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు.

### మీ ఇంటి బిడ్డలా అందుబాటులో ఉంటా : నీలం మధు


పేదింటి బిడ్డనైన తనను ఎంపీగా గెలిపిస్తే మీ ఇంటి బిడ్డలా అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ప్రజలకు హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకుకొని పని చేసే తనను గెలిపించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ అంటే సమానత్వం కలిగిన పార్టీ అని, ఇందిరా గాంధీ ఎంపీగా ఉండి ప్రధాన మంత్రిగా పని చేసిన గడ్డ నుంచి తనకు అవకాశం ఇవ్వడంపై జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి మధు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ బిడ్డ అయిన నీలం మధు ముదిరాజును భారీ మెజారిటీతో

మిగతా 7లో..






# రేవంత్ రెడ్డి కాస్కో..



- రాష్ట్రంలో బిజెపి డబుల్ డిజిట్స్ స్థానాలు సాధిస్తుంది
- దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని నిర్మూలించగలిగాం
- సిఎఎ అమలు, తెలంగాణ విమోచన దినాన్ని వ్యతిరేకిస్తూ షరియత్ పాలన కొనసాగించేందుకు కుటీల యజ్ఞాలకు సాగనీయం
- దొంగలు మాత్రమే దేవుళ్ల పేరుపై ఓట్లు పెట్టుకుంటారు
- భువనగిరి బిజెపి సభలో గర్జించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

**దేశంలో మోడీ 3డి పాలన కొనసాగుతుంది**

**డి అంటే ధర్మం.. డి అంటే దేశం.. డి అంటే అభివృద్ధి**

**రాష్ట్రంలో ఏ బి సి**

**ఏ అంటే అసదుద్దీన్.. బి అంటే బిఆర్ఎస్**

**సి అంటే కాంగ్రెస్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అబద్దాలకు హామీల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాస్కో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బరా బర్‌గా డబుల్ డిజిట్ స్థానాలను గెలుచుకోబోతున్నదని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భువనగిరి బిజెపి అభ్యర్థి నిర్వహించిన సభలో పాల్గొని గర్జించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీకి నాలుగు స్థానాలు ఇచ్చారని, ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి తెలంగాణ ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారని, డబ్బులు డిజిట్స్ స్థానాలు ఇవ్వబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. నరేందర్ మోడీ ప్రభుత్వం దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు ఉగ్రవాదాన్ని నిర్మూలించ గలిగినామని అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి అభ్యర్థులు దొరకక రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన అభ్యర్థిని బరిలో ఉంచాడని ఆయన విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాహుల్ బాబా గ్యారెంటీలకు, నరేంద్ర మోడీ గ్యారెంటీలకు మధ్య పోరు నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు కేటాయించిన రిజర్వేషన్ రద్దుపరిచి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓబీసీలకు పంచుదామని ఆయన హామీ ఇచ్చారు. అంతేగాక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ బాబా టీం ఎన్నికల్లో గెలిచేందుకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు 12000,, విద్యార్థులకు స్కూటీలు నిరుపేదలకు పెన్షన్ వంటి హామీలు ఇచ్చి మోసపూరితంగా అధికారులకు రావడం కాంగ్రెస్ నైజం అని అమీషా విమర్శించారు. పారిశ్రామిక రంగంలో కానీ నీయంగా అభివృద్ధి పరుస్తూనే చేనేత పారిశ్రామిక రంగానికి అమలుపస్తునే చేనేత ఉత్పత్తులను ఎగుమతి చేయటంలో కృషి చేస్తునే జాతీయ టెక్స్ టైల్ ఎక్స్ పోర్ట్ పాలసీ నీ అమలు చేస్తున్నామన్నారు. 140కోట్ల రూపాయల కేంద్ర నిధులతో భువనగిరి భూపాలపట్నం రోడ్డు నిర్మాణం ఆధునికరించటం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా భువనగిరి వరంగల్ జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. మోడీ దేశానికి మూడోసారి ప్రధానమంత్రి కావాలని విజయ సంకల్పంతో ప్రజలందరూ పిడికిలి బిగించి జైశ్రీరామ్ నినాదాలను చెప్పించారు. ఈ బహిరంగ సభ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించగా, బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు,మోహన్ రెడ్డి, ప్రబారి పాపారావు, గూడూ రు నారాయణరెడ్డి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు పివి శ్యాం సుందర్రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ లింగస్వామి, ఖడ్గం శ్రీనివాస్ జగన్మోహన్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్. వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు వివిధ శాఖలకు చెందిన తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే అ ర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ అందజేస్తామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హా మీఇచ్చారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చే స్తామని ఆయన భరోసా ఇచ్చారు. అకాలవర్షం కారణంగా తడిసిన ధాన్యా న్ని కూడా కొనుగోలు చేస్తామని రై తులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన చెప్పారు. తాము 11 మందిమి క లిసి క్రికెట్ టీమ్ మాదిరిగా కలిసిగట్టు గా పని చేస్తున్నామని అన్నారు. శ్రీకాంతాచారి తెలంగాణ కోసం ప్రాణత్యా గం చేశారని,

మిగతా 7లో..

## మోడీది ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్

- రూపాయి పని చేయని బండి సంజరు మాట్లాడే భాషేందో తెల్వదు..
- ఇప్పటికే తేలిపోయిన 420 హామీలిచ్చిన కాంగ్రెస్ పని : కరీంనగర్ రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ అని చెప్పిన నరేంద్ర మోడీ తన పదేండ్ల పాలనలో సబ్‌కా సత్యనాశ్, దేశ్‌కా సత్యనాశ్ చేశారని, డాలర్‌తో పోల్చితే రూ.84కు మన రూపాయి విలువ పడేసి దేశాన్ని అధోగతిపాలు చేశారని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. మోడీ చెప్పిన వికసిత్ భారత్, అచ్చేదిన్ రాలేదని, ఇంకోవైపు 420 హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ కరువును తెచ్చిందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీం'నగరం'లోని తెలంగాణ చౌక్‌లో శుక్రవారం సాయంత్రం కేసీఆర్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ఎన్నికలకు ముందు 150 హామీలతో గెలిచిన ప్రధాని నరేంద్ర మోడీ 'బేటీ పడావో బేటీ బచావో, అమృత్‌కాల్, అచ్చేదిన్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్ అంటూ గొప్పగొప్ప మాటలు చెప్పి ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శిం చారు. మోడీకంటే ముందు పని చేసిన 15మంది ప్రధానులు రూ.55 లక్షల కోట్ల అప్పు చేస్తే.. ఈయనొక్కడే రూ.105లక్షల

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
10-05-2024
2

## యువత, రైతాంగ న్యాయం, అభివృద్ధి కోసం ఎంపిగా పోటీ చేస్తున్నా




### నిజామాబాద్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గంట చరితరావు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత సమస్యలను, వ్యవసాయ రైతుల, సమస్యలను పరిష్కరించేందుకే తాను పోటీలో ఉన్నట్లు నిజామాబాద్ పార్లమెంట్ స్వాతంత్ర అభ్యర్థి గంట చరిత రావు అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా దేశంలో నిరుపేద సమస్య తీర్చడంలో పాలకులు విఫలం అయ్యారని ఆమె అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ ను అభివృద్ధి చేయడంలో ఇక్కడి పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. నిరుపేదలకు ఉచిత విద్య వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తానని, దినసరి కూలీలకు పనికి తగిన వేతనం, సమయపాలన, ఏమైనా ప్రమాదం జరిగితే ఆసుపత్రిలో వైద్య సదుపాయం, మహిళ విద్యార్థులకు డిగ్రీ కళాశాల, గల్ఫ్ బాధితులకోసం ఇక్కడే ఉద్యోగ అవకాశ కల్పన, చిన్న తరగతి ప్రజలకు నివసించేందుకు సరైన గృహాలు లేవని వారికీ పక్కా ఇళ్ళు నిర్మించేలా ప్రణాళికతో పనిచేస్తానని అన్నారు. గంజ్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉచిత బీమా సౌకర్యం కలిపిస్తానని, ఇందూర్ జిల్లా ప్రజలు మంచి ఆలోచనతో ఓటు వేసి తనను గెలిపిస్తారన్న ఆశాభవం వ్యక్తం చేశారు. భారతదేశంలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, ఉద్యోగాల కోసం బయట దేశాలకు వెళ్లే రోజులు పోవాలని తన గుర్తు కంప్యూటర్ గుర్తు అని నమూనా బ్యాలెట్లో సీరియల్ నంబర్ 17 లో ఉన్నత నాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# భావోద్వేగాల మాటలతో ఓట్లు అడుగుతున్న జీవన్ రెడ్డి

### జగిత్యాల్లో జీవన్ రెడ్డి కుటుంబ పాలన నడుస్తుంది
### కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులకు పార్లమెంట్ ఎలక్షన్ లో కర్రు కాల్చి వాత పెడతారు
### రైతులకు క్వింటాలకు 500 ఎక్కడ..?
### జగిత్యాల విలేకరుల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి తన భావోద్వేగాలతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జగిత్యాల జిల్లా ఎమ్మెల్సీ రమణ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ. జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గంలో రైతన్నలు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడం బాధాకరం అన్నారు. అంతే కాకుండా ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ము కునే విధంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. ధాన్యాన్ని కొను గోలు చేసే విధానాన్ని అమలు చేసుకోవడం సివిల్ సప్లై అధికారులకు సరైన ఆదేశాలు జారీ చేయకపోవడం దౌర్భాగ్యం అన్నారు. పరిపాలన అస్తవ్యస్తంగా కొన సాగుతుందని, వ్యవస్థ ఈరోజు ఒక్క జగిత్యాల లోనే కాకుండా రాష్ట్రమంతా ఇదే పరిస్థితి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక 50 శాతం ధాన్యం రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారన్నారు. మిగతా 50 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో చాలా ఇబ్బందులు ఎదురైతున్నాయన్నారు. ప్రభుత్వం ఈరోజు ఐకెపి ద్వారానో లేక సొసైటీ ద్వారా రైతులు ధాన్యం రోడ్లమీద కల్లాలలో రాళ్ల వర్షాలకు తడుస్తూ రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, అంతేకాకుండా హమాలి వడ్లు జోకిన తర్వాత ఆలస్యంగా లోడింగ్ చేయడం వల్ల ధాన్యం వెయిట్ లాస్ అవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రైస్ మిల్లర్లు వారు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏవైతే ఎన్నికల హామీల్లో ఇస్తానన్న క్వింటాలుకు 500 బోనస్ ఎక్కడ. ఇప్పటికీ రైతులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రభుత్వంలో ఉండి రైతులను ఆదుకోకపోవడం, రైతుల గురించి మాట్లాడకపోవడం దౌర్భాగ్యం అని చెప్పారు. మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ నుంచి గ్రాడ్యుయేట్ ఎలక్షన్ ద్వారా ఎమ్మెల్సీగా ఎన్నికై ఉద్యోగస్తుల సాధక బాధకాల గురించి,వారి సంక్షేమం గురించి మాట్లాడిన దాఖలు లేవన్నారు. నీవు మాత్రం ఎమ్మెల్సీగా పోటీ చేస్తావు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తావు. ఇప్పుడు ఎంపీగా పోటీ చేస్తావ్... మీ కుటుంబంలో అందరూ జడ్పిటిసిలు ఎంపీపీలు, చైర్మన్లు ఉండాలా. మిగతా వారేమో ఉండకూడదు అనే ధోరణి జీవన్ రెడ్డిది అని ఆయన విమర్శించారు. జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు భావోద్వేగా ప్రసంగాలు చేస్తూ ప్రజల మనసును డైవర్ట్ చేస్తున్న వ్యక్తి జీవన్ రెడ్డి అని, నాకు ఎమ్మెల్సీ మాత్రమే ఉంది. మిగతా పదవులు లేవు. నా వయసు అయిపోయింది.. ఇలా ముసలి కన్నీరు కారుస్తూ భావోద్వేగాల ప్రసంగాలు, బ్లాక్మెయిల్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఏడిచే మగ వాన్ని నమ్మొద్దని, ఇలాంటి వ్యక్తులను ప్రజలు గమనించి తప్పకుండా మీలాంటి వాళ్లకు రానున్న ఎంపీ ఎలక్షన్లో కర్రు కాల్చి వాత పెట్టనున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ దావసంత, ఎక్స్ మినిస్టర్ రాజేశం గౌడ్, లోక బాపు రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 1994లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించిన ఆర్మూర్ ప్రజలు అదే సహకారాన్ని అందించండి

### మోదీ ఇస్తానన్న 15 లక్షలు,
### రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ
### ఎంపీ అరవింద్ గెలిస్తే రెండు లక్షల ఇళ్లు ఇస్తానన్న మాట ఏమైంది...?
### గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు, పసుపు బోర్డ్ ఏమైంది...?
### కవిత కృషితో కెసిఆర్ సహకారంతో ఆడబిడ్డలకు అందుతున్న బీడీ పెన్షన్
### ఆలూరులో పాదయాత్ర చేస్తే ఎన్నికల ప్రచారంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



1994 సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తనను ఆర్మూర్ పట్టణ ప్రజలు గెలిపించాలని అదే ఉత్సాహంతో అదే స్ఫూర్తితో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తనకు సహకరించి గెలిపించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారంలో భగంగా ఆర్మూర్ పట్టణంలో ఆలూర్ రోడ్ (గూండ్ల సంఘం) నుంచి గోల్ బంగ్లా వరకు పాదయాత్రలో పాల్గొని ప్రజలను కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... రైతుబంధు లేదు, రైతు రుణమాఫీ లేదు, తులం బంగారం లేదు, రుణమాఫీ రెండు లక్షలు లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చరు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముంచిందన్నారు. నేను ఆర్మూర్ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులతో కొట్లాడి నిధులు సమకూర్చి తీసుకువచ్చానని, ఇప్పుడు కూడా అదే ధైర్యంతో ఉన్ననని ఎంపీ ఎలక్షన్లో ఆశీర్వదించండి. మీకోసం కోట్లాడుతా అని ఆయన మాటిచ్చారు. కోరుట్ల, జగిత్యాల్, బాల్కొండ ముగ్గురు మన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీకి ఎంతో మద్దతు ఉందన్నారు. సర్వేల ప్రకారం మనం గెలవబోతున్నాం అని ధీ మా వ్యక్తం చేశారు. అరవింద్ హిందూ, ముస్లిం, రోహింగ్యా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వాక్యలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఏ ఒక్కరోజన్నా గ్రామాల్లో తిరిగిండా.. గ్రామానికి రూపాయి ఇచ్చిండా. పార్లమెంట్ మెంబర్ అంటే. ఎలా ఉండాలి. మెంబర్ ఆఫ్ పంచాయతీగా చేస్తున్నాడు. ప్రజలు మంచి అవకాశం ఇచ్చారు.. ఏమి చేయని అసమర్థుడు ఎంపీ అరవింద్. ఎంపీ ఎలక్షన్లో ఓట్లు అడగడానికి మళ్లీ వస్తున్నాడు... పని చేయని వ్యక్తులకు ప్రజలు ఓట్లేస్తారా. ప్రజలారా ఆలోచించండి. పని చేసేవారిని ఆశీర్వదించండి... నేను మీ కోసం పని చేస్తా ఆశీర్వదించండి అని ఆయన ప్రజలను కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నాయకులు దొంగ మాటలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు డూప్లికేట్.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యక్తి కాదు.. కాంగ్రెస్ పార్టీ ఒరిజినల్ పార్టీ కాదు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడే కాంగ్రెస్ పార్టీ అది ఒరిజినల్.. ఇప్పుడున్న వారంతా డూప్లికేట్ నాయకులు మాత్రమే అన్నారు. ఎంపీ అరవింద్ గెలిస్తే రెండు లక్షల ఇళ్లు ఇస్తానన్నాడు ఏమైంది.?గల్ఫ్ కార్మికుల కోసం. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తా నన్నాడు ఏమైంది..?కాల్ సెంటర్ పెడతానన్నాడు ఏమైంది..?పసుపు బోర్డ్ ఏమైంది...?అని ప్రశ్నించారు. కావున అవ్వలకు అక్కలకు,అన్నాదమ్ములకు తెలియజేయునది ఏమ నగా నన్ను ి.గెలిచిన తర్వాత. నిజామాబాద్ ప్రజల కోసం పార్ల మెంట్లో పోరాటం చేస్తా. తెలంగాణ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీని ముట్టడి చేస్తా. ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేలా బరా బర్ అడుగుతా. మీకోసం పోరాటం చేస్తా. కావున దయచేసి ఆలో చించండి ఒకసారి ఆశీర్వదించండి,కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి,స్థానిక నాయ కులు, పాల్గొన్నారు.

## ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్




ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

## పలు ఆలయాల్లో చోరీ.

### అమ్మవారి నగలు ఎత్తుకెల్లిన గుర్తు తెలియని దుండగులు.



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

పలు అమ్మవారి ఆలయాల్లో గుర్తు తెలియని దుండగులు అమ్మవారి నగలు చోరీ చేసిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాదర్ తెలియజేసిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ కేంద్రానికి చెందిన పెద్దమ్మతల్లి, రేణుక ఎల్లమ్మ, ఆలాయాల్లో, గుర్తు తెలియని దొంగలు పెద్దమ్మ తల్లి బంగారం ముక్కుపుడక, అలాగే బంగారం పుస్తెలు, వెండికనులు, రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో, వెండి ముక్కుపుడక, దొసుకెళ్లారని తెలిపారు. డికంపల్లి గ్రామ పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారి బంగారు పుస్తెలు, మొక్కు పుడక, బొట్టుబిల్ల, దొంగలు ఎత్తుకెల్లారని తెలియజేశారు. ఆలయకమిటి పెద్దలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెపుతు న్నట్లు తెలియజేయారు.

## పోలింగ్ కు 48 గంటల ముందు బల్క్ ఎస్.ఎం.ఎస్ లు పంపడం నిషేధం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి అమలులో ఉంటుందని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 13న సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి అభ్యంతరకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ లపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్ నిశితంగా పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతరమైన ఎస్ఎంఎస్ లు, రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్ లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు.

## అంత్యక్రియ ఖర్చులకు కార్పొరేషన్ సహకరించకపోవడం సరైంది కాదు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కార్మికుల అంత్యక్రియల ఖర్చులకు కూడా కార్పొరేషన్ సహారికరించకపోవడం సరైన పద్ధతి కాదని సిఐటియు డిమాండ్ చేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో ప్రశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు చనిపోయినప్పుడు కనీసం అంత్యక్రియల ఖర్చులు కూడా చెల్లించకుండా పాలకవర్గం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఐటియు ఆధ్వర్యంలో సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ 2014లో అప్పటి మున్సిపల్ డైరెక్టర్ నుంచి కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులకోసం పదివేల రూపాయలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ వాటిని పాటించలేదని, అదేవిధంగా 2016 జూలైలో మరొకసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులు రూ.20వేలు చెల్లించాలని సర్కులర్ జారీ చేసి ఆదేశించినప్పటికీ జిల్లాలో వాటిని అమలు జరపటానికి మున్సిపల్ అధికారులు కానీ పాలకవర్గం కానీ చొరవ చూపకపోవడంతో అనేకమంది కార్మికులు అంత్యక్రియ ఖర్చులను కూడా నోచుకోలేకపోతున్నారని ఆదోని వ్యక్తం చేశారు. ఇది సరైనది కాదని ఆయన ఆరోపించారు. అంత్యక్రియ ఖర్చులు చెల్లించాలని గతంలో అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అమలు జరుపుతామని హామీ ఇవ్వడం తప్ప ఇవ్వటం లేదు ఇటీవల ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో మున్సిపల్ కార్మికులు వాడు అధికారులు జమ చేసుకొని ఇవ్వడం తప్ప కార్పొరేషన్ నుంచి ఇవ్వలేదని, ఇది పూర్తిగా బాధ్యతారహితమని, వెంటనే చనిపోయిన కార్మికులందరికీ నిబంధనల మేరకు అంత్యక్రియలు ఖర్చులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ కార్యదర్శి కే. భూపతి పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



పార్లమెంటు ఎన్నికలలో నిజామాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బోధన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని 18వ వార్డు అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లమయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్,పిట్ల సత్యం,మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్,దాము, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్,విష్ణు, వినోద్ ,కౌటిల్య తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 10-05-2024


# ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు గట్టి నిఘా

**ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో అబ్జర్వర్లు**

**రెట్టింపు సంఖ్యలో నిఘా బృందాల ఏర్పాటు : కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కు సమయం సమీపించిన నేపథ్యంలో ఎన్నికలు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతా వరణంలో జరిగేందుకు సంబంధిత విభాగాల అధి కారులు, ఇంటెలిజెన్స్ బృందాలు గట్టి నిఘాను కొనసాగిస్తూ అంకిత భావంతో పని చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్జీలు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జరిగిన ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ.ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు,మద్యం, విలువైన వస్తువులు,ఇతర కానుకలు,మత్తు పదార్థాలు తదితర వాటిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు సమర్థ వంతంగా పని చేయాలని సూచించారు. అను మానాస్పద ఆన్ లైన్ బ్యాంకు లావాదేవీల నిశితంగా పరి శీలించాలని, అధిక మొత్తంలో నగదు బదిలీ జరిగే ఖాతాలను గుర్తించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును ఆదేశించారు.అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని, ఐ.ఎం.ఎల్ డిపో నుంచి దిగుమతి చేసుకుంటున్న మద్యం నిల్వలు ఎక్కడైనా పక్కదారి పడు తున్నాయా అని నిఘా ఉంచాలని ఎక్సైజ్ అధి కారులకు సూచించారు.పోలింగ్ కు సమయం సమీ పించినందున మరింత అప్ర మత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని నిఘా బృందాల అధికారులకు సూచించారు.ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కలెక్టర్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లా డుతూ.ఆబ్కారీ,రవాణా,వాణిజ్య పన్నులు శాఖల సిబ్బందితో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని అన్నారు. తనిఖీలను మరింత ముమ్మరం చేయి స్తామని పరిశీలకులకు తెలిపారు. అలాగే ప్రస్తుతం పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 21 ఎఫ్.ఎస్.టీ బృందాలు నిఘా కొన సాగిస్తున్నాయని, వాటి సంఖ్యను రెట్టింపు చేస్తామని,22 ఎస్.ఎస్.టీ బృందాల సంఖ్యను కూడా 30కు పెంచుతామని వివరించారు.ఆర్టీసీ బస్సులలో కార్గో సేవల ద్వారా,రైల్వే మార్గం ద్వారా ఏవైనా వస్తువులను ఎన్నికలలో ప్రలోభాల కోసం పంపి స్తున్నారనే అనుమానం కలిగితే, వెంటనే అధికారులకు సమాచారం అందించేలా సంబంధిత అధికారులను అప్రమత్తం చేశామన్నారు. తనిఖీలలో నగదు, మద్యాన్ని పట్టుకున్నాం. సిపీ కల్మేశ్వర్ సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి విస్తృత తనిఖీలు చేస్తూ పలుచోట్ల నగదుతో పాటు మద్యాన్ని పట్టు కున్నామని అన్నారు. ఆయా శాఖల అధికారులు సమ న్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ అక్రమ నగదు, మద్యం, వస్తువుల పంపిణీ వంటి ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేలా గట్టి నిఘా కొన సాగిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన కాంగ్రెస్ పార్టీ నేత.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,తెలంగాణ రాష్ట్ర చిట్టెపు కుల సంఘం అధ్యక్షులు సాయి పటేల్ గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి,నల్గొండ జిల్లా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలోని పలు మండలాలకు చెందిన చిట్టెపు కుల సంఘం నాయకులు,కులస్తులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు,పలు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం సాయి పటేల్ ను ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మానాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మానాల గ్రామం దెగవత్ తండ, వీరున్ తాండలలో ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని ముదిరాజ్, మున్నూరు కాపు సంఘాల సభ్యులతో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన సిరికొండ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు భూషణ్ రెడ్డి


**పార్టీ కండువాతో ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్మోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



సిరికొండ మండలంలోని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు భూషణ్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు భూషణ్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్లో భూపతి రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉంటూ.. ఓటు బ్యాంకును ప్రభావితం చేసిన వ్యక్తి అసెంబ్లీ ఎలక్షన్లో గెలవడానికి మండల్ లో తన సొంత డబ్బులు ఖర్చు చేసుకొని భూపతిరెడ్డిని గెలిపిస్తే.. సరైన స్థానం లేదని తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల కాంగ్రెస్ పార్టీ 6 గారంటీ హామీలు అబద్ధాలని తెలిసి అమలు చేసే అవకాశం లేనందున, కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుల ధోరణి నచ్చక పార్టీ కోసం పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని తెలుసుకొని అతను నిశ్చయించుకొని మాజీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ చేతుల మీదుగా భూషణ్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్ష నాయకులు అవలంబిస్తున్న తీరును అబద్ధపు మాటలను, గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని, మండల నాయకులకు బాజిరెడ్డి గోవర్ధన్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు తమ భుజస్కందాలపై వేసుకొని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, ఎంపీపీ సంగీత రాజేందర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, పాప గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, మండల నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మాక్లూర్, నందిపేట్, డొంకేశ్వర్, ఆలూరు మండల కేంద్రాల్లోని పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ గురువారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయం వంటి వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఓటర్లకు నీడను అందించేలా టెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.

## పోలింగ్ సందర్భంగా ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు,పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు.

## నెహ్రూ నగర్ లో బి ఆర్ ఎస్ ఎన్నికల ప్రచారం




టైమ్స్ ఆఫ్ వార్త మెండోరా

నెహ్రూ నగర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం గడపగడపకు కార్యకర్తలు తిరిగి నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎంపీగా గెలిపించాలని మెండోరా మండల కో ఆప్షన్ సభ్యులు బాబా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు

## తూర్పుగూడెం గానుగుబండ లో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం

**ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**



టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం, గానుగబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తూర్పు గూడెం గానుబండ గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.అనంతరం ఓటును అభ్యర్థిస్తూ భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రారంభించారని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఆగస్టు 15 లోపు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు రేటినేని శ్రీనివాస్, మద్దిరాల ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, తూర్పు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గుడగాని సుధాకర్, తాజా మాజీ తూర్పుగూడెం ఉప సర్పంచ్ గుండ గాని మహేందర్, గానుగ బండ తాజా మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర రామచంద్రు, గానుగ బండ గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రవి తీగల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంతో పాటు సాలూర మండల కేంద్రంలో గల పోలింగ్ కేంద్రాలను గురువారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం బోధన్ తహసీల్దార్ గంగాధర్ తో కలిసి బోధన్ పట్టణంలోని విజయమేరీ ఉన్నత పాఠశాలలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల సామాగ్రి పంపిణీ సజావుగా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఆర్ఐలు వరుణ్, గంగాధర్, బూత్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

**నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ






నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ను గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కేష్ వేణుతో కలిసి ఆయన సందర్శించారు. దశాబ్దాలుగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నోచుకోలేని దుస్థితిలో మనం ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపుతోందన్నారు. ఎంపీగా గెలుపొందిన తర్వాత నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ లైన్ డబ్లింగ్ చేస్తే ప్రయాణికులకు సౌకర్యాలు ఏర్పడతాయన్నారు. నిజమాబాద్ రైల్వే జంక్షన్ ను అభివృద్ధి చేయాలని, ఆర్మూర్ నుంచి అదిలాబాద్,బోధన్ నుంచి బీదర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా రైల్వే స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

TIMES OF VARTHA (10-05-24)_times of varha main (13-2).qxd 5/10/2024 5:59 AM Page 4





# నీకు దమ్ముందా ఏనుగు రవీందర్ రెడ్డి

**ఏనుగు రవీందర్ రెడ్డి నేను సిద్ధం..**

**దీనికి పోచారం శ్రీనివాసరెడ్డి అవసరం లేదు.. నేనే వస్తాను..**

**మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌కి మద్దతుగా బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్, సంగోజిపెట్, హన్మాజిపేట, గ్రామాలలో ప్రచారం నిర్వహించిన బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ..బిఆర్ యస్ ప్రభుత్వంలో పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలో 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళను పేదలకు ఇచ్చారు.అందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది.బిఆర్ యస్ ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు వచ్చాయి. ప్రభుత్వం మారింది. పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల డబుల్ బెడ్ రూం ఇళ్ళ బిల్లులు ఇవ్వాలని పోచారం కోరితే గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అంగీకరించారు.తరువాత ఏనుగు రవీందర్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పాడట.పార్లమెంట్ ఎన్నికల లోపు బిల్లులు రాకపోతే కుటుంబ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాను, అప్పటికీ బిల్లులు ఇవ్వకపోతే అమరణ నిరాహార దీక్ష చేస్తాను, ప్రాణత్యాగానికైనా సిద్ధమని మన నాయకుడు పోచారం ప్రకటించారు. పోచారం పేదల కోసం ఎంతవరకైనా పోరాడుతారు. పేదల కోసం మా కుటుంబం ప్రాణత్యాగానికైనా సిద్ధం.నిన్న ఏనుగు రవీందర్ రెడ్డి పోతంగల్ లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ళ బిల్లులు ఆపలేదని తడిబట్టలతో తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రమాణం చేస్తానని అన్నాడు.ఏనుగు రవీందర్ రెడ్డినీ సవాలుకు నేను సిద్ధం. దీనికి పోచారం శ్రీనివాసరెడ్డి అవసరం లేదు. నేనే వస్తాను. నువ్వు బిల్లులను ఆపించావని తడిబట్టలతో తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి మీద ప్రమాణం చేయడానికి నేను సిద్ధం. అక్కడి నుండి ఇద్దరం వెళ్ళి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా ప్రమాణం చేద్దాం.నీకు దమ్ముందా ఏనుగు రవీందర్ రెడ్డి.నీకు దేవుళ్ళ మీద ఎంత భక్తి ఉందో అందరికీ తెలుసు.పోచారం శ్రీనివాసరెడ్డిని ముసలోడు అని అంటున్నావట, అంటే భవిష్యత్తులో నువ్వు ముసలోడివి కావా ? ఎల్లకాలం వయసులోనే ఉంటావా ?. యాభై ఏళ్ళకే తలమీద బొచ్చు లేదు కానీ నువ్వు మాట్లాడుతావా ?. నేను మాట్లాడడం మొదలు పెడితే నువ్వు తట్టుకోలేవు.సంస్కారం లేని వ్యక్తి నువ్వు, ఏనుగు రవీందర్ రెడ్డి నోరు జాగ్రత్త. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు బంగారు తెలంగాణ గా ఉన్నది. ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చూసుకున్నారు. కానీ ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ నాయకుడు మొరం, ఇసుక రానీయక పోవడంతో పనులు ఆగిపోయాయి. ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని నీకు ఉంటే రేపే సిద్దాపూర్ రిజర్వాయర్ పనులను ప్రారంభించు. మేము సంపూర్ణ సహకారం అందిస్తాం. అప్పుడే కాంగ్రెస్ పార్టీ దిగివస్తుంది.గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో కలిసి పనిచేసిన వ్యక్తి అందరం మే 13 న జరిగే పోలింగ్ లో కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బారాస బాన్సువాడ మండల పార్టీ అధ్యక్షుడు భానోత్ మోహన్ నాయక్, డిసిసిబి డైరెక్టర్, బొర్లం సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి, హనుమాన్లు నాయకులు వెంకటరామిరెడ్డి ,పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్ ,రాసాలం సాయిలు, బండారి బాలయ్య, మాజీ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ మండలంలోని పలు గ్రామాలలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసర్లాబాద్ మండలం మిర్జాపూర్, వీరాపూర్, గ్రామాలలో గురువారం రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే, ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గర బిబి పాటిల్ కు కి మద్దతుగా బిజెపి ప్రచారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో, వర్ని మండల కోఆర్డినేటర్ పబ్బ శేఖర్, ధనుంజయ్, బూత్ కమిటీ అధ్యక్షుడు సంతోష్, పోరం సుధాకర్, రాములు, వినీత్, నవీన్, శ్రీకాంత్, మహేందర్, లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు అర్సపల్లి సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దావుగారి డాకయ్య, ముత్యాల సాయి బాబా, తదితర నాయకులు, కార్యకర్తలు, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటా ప్రచారంలో దూకుడు పెంచిన బారాస నాయకులు

**బారాస శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన కేసిఆర్ రోడ్డు షో...**



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఎంపీ ఎన్నికలు ఈ నెల 13 న జరుగనున్న నేపథ్యంలో ప్రచారం గడువు ఈ నెల 11 న ముగిస్తున్నందున అక్బర్ నగర్ గ్రామ భరోసా శ్రేణులు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బారాస అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా ఇంటింటా ప్రచారం దూకుడును పెంచారు. మరో రెండు రోజుల్లో ప్రచారానికి తెర పడ నుండడంతో గురువారం గల్లీ లలో వారు కదం త్రొక్కుతూ నిర్వహించిన ఇంటింటా ప్రచారం సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను బారాస నాయకులు ప్రజలకు వివరించారు. మన రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే, సమస్యల సాధన కోసం పోరాడే బారాస పార్టీకి కి అండగా నిలు వాల నీ వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7 న కామారెడ్డి లో నిర్వహించిన కేసిఆర్ రోడ్డు షో వల్ల భరోసా శ్రేణుల్లో నూతనోత్సాహం పొంగి పొర్లడంతో ఇంటింటా ప్రచారం లో రెట్టింపు జోష్ తో ముందుకు సాగుతున్నారు.కారు గుర్తు కే ఓటు వేసి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామాగౌడ్, వర్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్, బారాస ప్రధాన కార్యదర్శి థామస్, నాయకులు హన్మంతరావు దేశాయ్, చాంద్ పాషా, కొండలరావు, దూడ నరేష్, బ స్వరాజ్, చిలప ల్లీ సాయిలు, సతీష్, రజాక్, బారి, గుండ్ల లక్ష మాన్, పోశెట్టీ, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం

**పాల్గొన్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు.....**



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి, వర్ని, మండలాలలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు మద్దతుగా ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ఈ నెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ విభేదాలు పక్కనబెట్టి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్ గెలుపునకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని మాజీమంత్రి మండల వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోర్



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పథకాలు వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టెంట్ హౌస్ స్వామి, పిల్లిసంతోష్, బాలు, వడ్ల శ్రీనివాస్, గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు బాగా రెడ్డి, సురేందర్ రెడ్డి, ఇటిక్యాల వెంకటేశ్వర్ రెడ్డి, మంగలి బిక్షపతి, నర్సింలు, నట్ట లింగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం అండ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మండలంలోని ఈసన్న పల్లిగ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల స్వామి, తదితరులు పాల్గొన్నారు

## రుద్రూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా రుద్రూర్ మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకే తమ ఓటు నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధాన మంత్రిగా చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరికృష్ణ, బీజేవైఎం నాయకులు గణేష్ ,ప్రశాంత్ గౌడ్, పార్వతి మురళి, దీపక్ యాదవ్, కటికే రాజా రామ్, బిజెపి సీనియర్ నాయకలు అర్సపల్లి సాయి రెడ్డి , ముత్యాల సాయి బాబా, డాకయ్య , చీకట్ల రాజు, నాంపల్లి శ్యామ్, రాజాసింగ్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సప్తహ భజన మహెూత్సవంలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హెగ్డే గ్రామంలో గురువారం చేపట్టిన సప్తహ భజన మహెూత్సవంలో బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే తన అను చరులతో కలిసి హాజరయ్యారు. తీర్థ, ప్రసాద, నైవేద్యంలు స్వీకరించి భిక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా ఉందని తెలిపారు. హిందూ ధర్మం పరిరక్షణకు, ఆధ్యాత్మిక మహెూత్సవములు విజయవంతం చేయడానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ మే 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి అధిష్టానం బలపరిచిన అభ్యర్థి బీబీ పాటిల్ ను జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు.ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,భాజపా కుటుంబ సభ్యులు ,తదితరులు, ఉన్నారు.

## ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత బిఆర్ఎస్, బిజెపి లకు లేవు



**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు లేవని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య తెలిపారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాల పాలనలో దళితుల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగబద్ధంగా వచ్చిన రిజర్వేషన్లను, రాజ్యాంగా సవరణలతో రిజర్వేషన్లు తొలగించే కుట్రలో చేస్తుందని ఆరోపించారు. దేశంలో ఎక్కడ చూసినా మతోన్మాదం, దళితులపై దాడి, అట్టడుగు వర్గాలకు అన్యాయం తప్ప బిజెపి హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నియంత పోకడలకు దళితులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. కాక కుటుంబం అంటేనే కార్మికుల, కర్షకుల పక్షాన నిలబడి కుటుంబమని, మచ్చలేని ఒక్క తెరిచిన పుస్తకమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సమానత్వం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందన్నారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తుంగ పిండి రాజేష్ కుమార్, లెదర్ పార్క్ సాధన సమితి జిల్లా నాయకులు కొలుగురి విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగారపు రాజేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్లో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ పాల్గొని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే,ఏనుగు రవీందర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అంతకుముందు మోస్రా మండల కేంద్రంలోని రామా లయంలో ప్రత్యేక పూజలు చేపట్టి,అక్కడి నుండి భారీ బైక్ ర్యాలీగా రుద్రూర్ మండల కేంద్రానికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసిన మాజీ సీఎం కెసిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

సహకార వ్యవస్థను మాజీ సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని డిసిసిబీ డైరెక్టర్ లింగాల కిష్టా గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు రావాల్సిన సబ్సిడీ రుణాలు పొందడం లేదని చెప్పారు. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలు ఇవ్వకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్సిడీ విత్తనాలు అందాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (10-05-24)_times of varha main (13-2).qxd 5/10/2024 5:59 AM Page 5



# బెంగళూర్ మురిసింది.. పంజాబ్‌పై 60 పరుగుల తేడాతో గెలుపు

## విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్ అర్థ సెంచరీలు

## బెంగళూర్ 241/7, పంజాబ్ 181/10



ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ వరుస విజయాలు నమోదు చేస్తోంది. ధర్మశాలలో ధనాధన్ దంచికొట్టిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 60 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. 242 పరుగుల ఛేదనలో పంజాబ్ కింగ్స్ చతికిల పడింది. 17 ఓవర్లలో 181 పరుగులకే కుప్పకూలింది. రోసో (61, 27 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగినా.. జానీ బెయిర్‌స్టో (27), ప్రభుసిమ్రన్ సింగ్ (6), శశాంక్ సింగ్ (37, 19 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), జితేశ్ శర్మ (5), లియాం లివింగ్‌స్టోన్ (0), శామ్ కరన్ (22), ఆశుతోష్ శర్మ (8) అంచనాలను అందుకోలేదు. ఆర్సీబీ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ (3/43), స్వప్నిల్ (2/28), ఫెర్గుసన్ (2/29), కర్ణ్ శర్మ (2/36) రాణించారు. అంతకముందు, విరాట్ కోహ్లి (92, 47 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లు), రజత్ పాటిదార్ (55, 23 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లు) అర్థ సెంచరీలకు తోడు కామెరూన్ గ్రీన్ (46, 27 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 241 పరుగుల భారీ స్కోరు సాధించింది.

**మెరిసిన విరాట్:**

టాస్ నెగ్గిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. డుప్లెసిస్ (9), విల్ జాక్స్ (12)ను సాగనంపిన కవేరప్ప బెంగళూర్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. పవర్‌ప్లేలో సాధారణంగా సాగిన బెంగళూర్ ఇన్నింగ్స్‌కు కోహ్లి (92), రజత్ పాటిదార్ (55) ఊపు తీసుకొచ్చారు. రజత్ పాటిదార్ మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించగా.. విరాట్ కోహ్లి ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 32 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. పాటిదార్ నిష్క్రమించినా కామెరూన్ గ్రీన్ (46) తోడుగా విరాట్ కోహ్లి జోరు కొనసాగింది. చివర్లో దినేశ్ కార్తీక్ (18, 7 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) సైతం మెరవటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 241 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేద్దాం

## ఈటల రాజేందర్‌ని గెలిపిద్దాం : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఫిరోజ్ గూడ లోని అన్ని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని చోట్ల ఈటల రాజేందర్ కి ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేకనే ఈటల రాజేందర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని అన్నారు. బ్యాలెట్ పేపర్ లో క్రమసంఖ్య -02 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీం - ట్రస్ట్ ఫతేనగర్ వారి ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా కమిటీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి నిజామాబాద్ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబాటు వేణు రాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ముందుగా వందలాది మంది ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు గోల్ హనుమాన్ ఆలయం వద్ద నుంచి నెహ్రూ పార్క్ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం నెహ్రూ పార్క్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో కార్నర్ మీటింగ్ ను హోరెత్తించారు. అదేవిధంగా ఎన్ఎస్యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదభట్టు వేణు రాజ్ ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కమిటీ అధ్యక్షుడు కేశ వేణు, గడుగు గంగాధర్, నరాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రఘు వీర్ రెడ్డి గెలుపుని ఏ శక్తి ఆపలేదు

## కోదాడ శాసన సభ్యులు పద్మావతి రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె నల్ల గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి గెలుపు ను ఏ శక్తి అపలేదని కోదాడ శాసన సభ్యులు నల్ల మాధ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం రఘు వీర్ రెడ్డి గెలుపు కోసం మండల పరిధిలోని సిరికొండ రావి పహాడ్ అప్పన్న గూడెం హస్సే నాబాద్ మామిళ్ళ గూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ భారత శానికి ఈ ఎన్నికలు చాల ముఖ్యమైన ఎన్నికలు ఈ ఎన్నికలు మతోన్మాద శక్తులు లౌకిక శక్తుల కు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. గత పది సంవత్సరాలుగా మోది పాలనలో నిరుద్యోగం నిరాశ నిస్పృహలకు దేశ ప్రజల భవిష్యత్ నెట్టి వేయబడిందని తెలిపారు. మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని మనుషుల మధ్య మతం కుంపటి రజేసి ప్రభుత్వ సంపదను అంబానీ అదానిలకు అప్పగించడం జరిగిందని అన్నారు పేద ప్రజల కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం కూడా చేయలేదని అటువంటి వారికి మళ్ళీ దేశం అప్పగించవద్దని తేల్చి చెప్పారు .రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లారావు యంపిపి మూప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మైనం పాటి గుర్వారెడ్డి నూకల మధు సుధన్ రెడ్డి మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డనేటర్ ముడిరెడ్డి మధు సుధన్ రెడ్డి ఆయా గ్రామాల మాజి సర్పంచ్ లు ఎల్లయ్య నాగు నాయక్ ఆంధ్రా రెడ్డి అరునమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణా రెడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో ఇంటింటా ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కోసం నాగులవంచ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు , చింతకాని మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షులు కొండా గోపి , బూత్ అధ్యక్షులు బలిపిచ్చారావు, నాయుడు నాగేశ్వరావు, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

## నారాయణపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేప ప్రవీణ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్ల మెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేప ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కనీసం పోటీ ఇచ్చే పరిస్థితిలో కూడా లేరన్నారు మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చమల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు రికార్డ్ స్థాయిలో మెజార్టీతో భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు హస్తం గుర్తుకే ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

## ప్రచారం నిర్వహించిన పొంగులేటి మాధురి , డా.కోట రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మధిర నియోజకవర్గంలో మధిర, బోనకల్ మండలాల్లో పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మీటింగ్స్ లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తు మీద అత్యధికంగా ఓట్లు వేసి రఘురాం రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బోనకల్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మధిర పట్టణ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్త, రంగా హనుమంతరావు, దేవిశెట్టి రంగారావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, యన్నం కోటేశ్వరరావు, పాటిబండ్ల సత్యంబాబు, యర్రగుంట రమేష్, మొండితోక సుధాకర్ ,భూక్యా సైదానాయక్, మధిర వైస్ చైర్మన్ శీలం విద్యాలత, మొండితోక సుధారాణి, గద్దల మాధురి, ధారవత్ మాధవి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం, సీపీఐ, టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ రైల్వే కాలనీలో బిజెపి ఇంటింటా ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపు కోసం సాయంత్రం నాగుల వంచ రైల్వే కాలనీలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు , చింతకాని మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షులు కొండా గోపి , జిల్లా కార్యవర్గ సభ్యులు అనగానే రామారావు, బూత్ అధ్యక్షులు బలిపిచ్చారావు , నాయుడు నాగేశ్వరావు ,బైరు సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడ్డ కార్మిక నేత అల్లి రాజేందర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ ప్రమాదవశాత్తు గాయపడి, చికిత్స పొందుతున్నాడు. బుధవారం పట్టణ మార్కెట్ ప్రాంతం నుండి టీ టైప్ కాలనీ లోని తన క్వాటర్ కి వెళ్తున్న క్రమంలో మూల మలుపు వద్ద కల గుంతలో రాజేందర్ ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయి, గాయాలయ్యాడు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గురువారం పరీక్షించిన వైద్యులు, కాలు ఫ్యాక్చర్ అయిందని తెలిపారు. వైద్యుల సలహా మేరకు రాజేందర్ చికిత్స పొందుతున్నాడు. ప్రమాదవశాత్తు గాయపడిన రాజేందర్ ను యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి పరామర్శించారు.

# మత్కేపల్లి నామవరంలో ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మత్కేపల్లి నామవరం గ్రామంలో ప్రచారంలో టిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం.. 1 నెంబర్ కారు గుర్తుకు ఓటు వేయవలచంది నామా నాగేశ్వర రావుని అత్యధికంగా మేజారిటి గా గెలిపించాలని నామవరంలో ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత్కేపల్లి నామవరం గ్రామ సర్పంచ్ తిరుపతి కొండలరావు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తిరుపతి చలమయ్య , దర్శ బాలకృష్ణ, శ్రీనివాసు ,శ్రీనివాస్, శ్రీను , టిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నీరుడు అచ్చయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. చింతకాని మండల పరిధిలోని కొదు మూరు గ్రామంలో నీరుడు అచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు .ఆయన మరణ వార్త తెలుసుకున్న సిపిఐ మండల పార్టీ అచ్చయ్య నివాసానికి వెళ్లి మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు .ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అచ్చయ్య పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని వార్డు సభ్యుడుగా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాడు అన్నారు అచ్చయ్య కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు . నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కూచిపూడి రవి, ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున ,మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నారపోగు శ్రీను, నీరుడు గోవిందరావు, రాంబాబు ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
10-05-2024

6

# సెక్యూలర్ పార్టీ బిఆరెస్‌ను గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మత సంబంధం లేకుండా ఉన్న సెక్యూలర్ పార్టీ బిఆరెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా కోరారు.లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఎడపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి అయేషా ఫాతిమా గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జానకంపెట్ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బిఆరెస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఈవీఎం ప్యాడ్ లో మూడో నెంబరులో ఉన్న బిఆరెస్ పార్టీ గుర్తు కారుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిఆరెస్ పార్టీ అంటే మత సంబంధం లేని సెక్యూలర్ పార్టీఅని అన్నారు. కాంగ్రెస్ కు ఓటువేస్తే కేంద్రంలో బీజేపీకి ఓటువేసినట్లే అని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి చేసిందేమీ లేదని, బీజేపీ అభ్యర్థి అరవింద్ ఎంపీగా 5 సంవత్సరాలు ఏం చేశాడని అన్నారు. బాజిరెడ్డి ఎక్కడ నిలబడినా గెలిచే సత్తా ఉన్న నాయకుడని, ప్రజల సమస్యలు పట్టించుకొనే నాయకుడన్నారు.ఇకనైనా ప్రజలు ఓటు వేసేముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకకు ఓటు వేయాలని కోరారు.ఈకార్యక్రమంలో బిఆరెస్ ఎడపల్లి మండల అధ్యక్షుడు శ్రీరాం, గ్రామ అధ్యక్షుడు మాజిద్, శేఖర్ రాజు, నయీం, మహేష్, నర్సయ్య,పార్టీ కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించండి

## జిల్లా కార్యదర్శి పి.సత్యం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం దిల్ కుష్ నగర్ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటిటికీ కరపత్రాలు పంచుతూ ఇండియా కూటమి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించండి అని కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని మాట్లాడుతూ బీజేపీ దేశాన్ని విచిన్నం చేస్తుంది ఇలాంటి బీజేపీ ని డిపాజిట్లు రాకుండా చిత్తుగా ఓడించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఇంఛార్జి ఐలాపురం రాజశేఖర్, కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ,రాణి తదితరులు పాల్గొన్నారు...

# మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం షాక్

## 48 గంటలు పాటు మద్యం దుకాణాలు బంద్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రెండు రోజులు డ్రై డేగా ప్రకటించింది. మే 11వ తేదీన సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం 48 గంటల డ్రై డేగా ప్రకటించింది. ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. కౌంటింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు తెరుచుకోవు....

# కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు దుర్గం రమణకుమారి, యువజన నాయకులు దుర్గం మనోహర్, రాంటెంకి అశోక్, పొట్టాల శ్రీనివాస్, బిజెపి నాయకులు దుర్గం తిరుపతి లు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, మండల నాయకుడు, చిర్రకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య, మండల అధ్యక్షులు బానోతు నీలయ్య, మండల నాయకురాలు రాంటెంకి విజయశ్రీ ల ఆధ్వర్యంలో గురువారం వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

# నీరజ్ చోప్రాపైనే ఫోకస్

## దోహా డైమండ్ లీగ్ 2024




**దోహా (ఖతార్):** ఖతార్ రాజధానిలో నేడు భారత బల్లెం వీరుడు నీరజ్ చోప్రా ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాడు. ఒలింపిక్ గోల్డ్ నిలుపుకోవటం సహా 90 మీటర్ల మార్క్ అందుకోవటమే లక్ష్యంగా దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా బరిలోకి దిగుతున్నాడు. 2024 సీజన్‌లో నీరజ్ చోప్రా పోటీపడుతున్న తొలి ఈవెంట్ ఇదే. దక్షిణాఫ్రికా, టర్కీలో కఠోర శిక్షణ తీసుకున్న నీరజ్ చోప్రా నేడు జావెలిన్ త్రో విభాగంలో సహచర అథ్లెట్ కిశోర్ కుమార్ ఝా తోడుగా పతక వేట సాగించనున్నాడు. కిశోర్ కుమార్ సైతం ఆస్ట్రేలియాలో శిక్షణ తీసుకుని నేరుగా డైమండ్ లీగ్‌లో పోటీపడుతున్నాడు. ఈ పోటీల అనంతరం భువనేశ్వర్‌లో జరుగనున్న 27వ ఫెడరేషన్ కప్ నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో నీరజ్ చోప్రా, కిశోర్ కుమార్ ఝాలు పోటీపడనున్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ.కృష్ణ..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఓ.కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో నాయకులదే హవ నాలుగో స్థంభనికిని దొరకని గౌరవం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం లో మే 13న పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి అయితే కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో మీడియా కు కనీస గౌరవం దొరకడం లేదంట. ప్రచారాలకు మనుషులు వస్తే చాలు, ప్రచార వాహన్లో పాటలు నడుస్తే చాలు అనే విదంగా అన్ని పార్టీ ల నాయకులు అనుకుంటున్నారట. మీడియా కు కనీసం సమాచారం ఇవ్వకపోవడం మీడియా పత్రిక రంగాని అవమాన పరచడం స్థానికులను ఆశ్చర్య పరుస్తుంది. రానున్న రోజుల్లో బాన్సువాడ లో మీడియా పత్రిక రంగానికి అనగా దొకలాని అన్ని పార్టీ ల నాయకులు ఆలోచనలో ఉన్నారని కొందరు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

# షాపింగ్ చేయకుండానే క్రెడిట్ కార్డ్ లో డబ్బులు మాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కొత్తగా వచ్చిన క్రెడిట్ కార్డును ఎలాంటి షాపింగ్ చేయకుండా, కార్డును ఎక్కడా ఉపయోగించకుండానే అందులో ఉన్న క్రెడిట్ డబ్బులు మాయం అయిన ఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఎడపల్లి మండలంలో జాన్కంపేట్ గ్రామానికి చెందిన చిక్కెల సతీష్ వృత్తిరీత్యా బార్బర్, అతనికి గత నెలలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 30వేల లిమిట్ తో ఓ క్రెడిట్ కార్డును మంజూరు చేసింది. ఈక్రమంలో కార్డును ఆక్టీవేట్ చేసుకొన్న తర్వాత నిజామాబాద్ పట్టణంలో ఓ షాపింగ్ మాల్ లో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసి క్రెడిట్ కార్డును ఇవ్వగా అందులో బ్యాలెన్స్ లేదంటూ చెప్పడంతో సదరు వ్యక్తి షాక్ కు గురయ్యాడు.అసలు తాను ఎలాంటి షాపింగ్ చేయకుండానే డబ్బులు ఎలా మాయమయ్యాయని అయోమయంలో పడ్డాడు. తీరా బ్యాంక్ కు వెళ్లి వాకబు చేయగా క్రెడిట్ కార్డ్ ఆక్టీవేట్ అయిన తర్వాత అందులో నుండి 29,500రూపాయలు నోయిడాలో ఓ అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అయినట్లు బ్యాంక్ అధికారులు తెలపడంతో మోసం జరిగినట్లు గుర్తించి బాధితుడు ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు.

# తుంగతుర్తి టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేలుకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జేఎఫ్) ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు ఓరుగంటి సుభాష్, ఉపాధ్యక్షులు వెలుగు సైదులు, ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న, గౌరవ సలహాదారులు పోతరాజు వెంకన్నలు ఉన్నారు.

# రుద్రూర్ మండల కేంద్రంలో బారాస పార్లమెంట్ అభ్యర్థి

## గాలి అనిల్ కుమార్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారం

## మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి మద్దతుగా గురువారం రుద్రూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ..కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలు బంగారం లాగ ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అయిదు నెలల పాలనలోనే దారి తప్పింది. మళ్ళీ పది సంవత్సరాలు వెనుకకు పోయింది. రైతుబంధు రావడం లేదు, కరంటు కోతలు మొదలయ్యాయి. ధాన్యం కొనుగోలు లేదు.తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వచ్చి అయిదు నెలలు అయింది, హామీలు మాత్రం అమలు కావడం లేదు. డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఒక్కటి కూడా ఇయ్యలేదు.పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు తేలేదు.అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీ గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు. గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. అందరం కలిసి బలహీన వర్గాల బిడ్డను బారీ మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే ఈ ప్రాంతంలోని యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి అనీల్ కుమార్‌ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారో జీ గంగారం, ఎంపీపీ సుజాత నాగేందర్, బారాస మండల పార్టీ అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షుడు గంగారాం, రైతుబంధు అధ్యక్షుడు సంగయ్య ,సొసైటీ మాజీ చైర్మన్ పత్తి రాములు, వైస్ ఎంపీపీ సాయిలు ,పట్టేపు రాములు, నాగేందర్, కోడె శంకర్, షేక్ సుభాని, మాజీ ఉప సర్పంచ్ కలీం ,మైనార్టీ గ్రామ అధ్యక్షుడు జమీల్, నక్క సాయిలు, తో పాటు స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బారాస సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం

## ఈనెల 11న సాయంత్రం 6 గంటల నుంచి అమలు

## ఎన్నికలు మూసే వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

## కళ్యాణ మండపాలు, హెూటల్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాలని సూచన

## 1951 యాక్ట్ ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్ నిషేధం

## ఎన్నికలు ముగిసే వరకు మద్యం దుకాణాలు బంద్

## రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని బోధన్, ఆర్మూర్, నిజామా బాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ నెల 11 సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సింది గా కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయాలని ఆదేశించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 10-05-2024


## రాజ్యాంగం సామాన్యుల గొంతుక

(మొదటి పేజీ తరువాయి)..



గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 17 స్థానాలలో 14 స్థానాలను ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని జోష్యం చెప్పారు. అనంతరం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారం రాబోతుందని అన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇందిరాగాంధీ హయాంలోనే మెదక్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు జిల్లాను పట్టించుకోలేదని విమర్శించారు. అనంతరం మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదింటి బిడ్డకు అవకాశం కల్పించిందని, చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో తనలాంటి ఎంతోమందికి గుర్తింపు దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, చిట్టి దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, నాయకులు మణిదీప్ సుధీర్ రెడ్డి, హరీష్ తో పాటునియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..




శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్‌లో చేరారన్నారు. శంకరమ్మ కాంగ్రెస్ పార్టీ ఇం ఛార్జీ దీపాదా స్ మున్షీ, మంత్రి ఉత్తమ్ సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. కె సి వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఆమె నుపార్టీ లో చేర్చుకున్నామన్నారు. శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ శంకరమ్మ గతం లో తన మీ దనే పోటీ చేశారని, కానీ, ఎ ప్పుడూ ప రస్పర గౌరవంతో ఉన్నామన్నారు. ఃపా ర్టీలో బిసిలకు, వెనుకబడిన తరగతుల కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. బిజె పి, బిఆర్ఎస్ అబద్ధాల ప్ర చారం తో గె లవాలని చూస్తుందన్నారు. పదేళ్లు తెలంగాణకు ఏమీ చేయని మో డీ, అమిత్ షాలు మత విద్వేషాలతో వి భజించాల ని చూస్తున్నారన్నారు. మోడీ దిగజారి మట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేయడం అనేది బిజెపి అజెండా అని ఆయన మండిపడ్డారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారంటూ మోడీపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవం..అబద్ధం.. ఆధాని..అంబానీ మోడీ వెంటనే ఉన్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు, మోడీ, అమిత్ షాలు ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అదానీ, అంబానీలు రాహుల్ గాంధీ తో దోస్తీ చేస్తే ఈడీ, సిబిఐతో విచారణ జరిపించాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు.

### ఈ ఎన్నికల్లో 13 సీట్లు గెలుచుకుంటాం

డిప్యూటీ సిఎం భట్టి నాయకత్వంలో విద్యుత్ సరఫరా సక్రమంగా జరుగుతుందన్నారు. గతంలో కంటే మెరుగ్గా సరఫరా ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 13 సీట్లు గెలుచుకుంటామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మూడు స్థానాల్లో బిజెపి ప్రభావం ఉంటుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఎంఐఎం ఒక స్థానం గెలుస్తుందని, ఇక బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తాము రైతు బంధు వేయకపోతే వేయలేదు అంటున్నారు. రైతు బంధు వేస్తే ఆపండి ఆపండి అని ప్రతిపక్ష నాయకులు ఆపిస్తున్నారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. కెసిఆర్ ఏదైనా మాట్లాడతారని మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి న్యాయం జరగలేదు: శంకరమ్మ

బిఆర్ఎస్ పార్టీలో తనకు ఎలాంటి న్యాయం జరగలేదని, అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకే కాంగ్రెస్ లో చేరుతున్నానని ఆమె ప్రకటించారు. రాష్ట్రంలో మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలవడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. శంకరమ్మ తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014 అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.

## కేజ్రీ, కవితలపై ఇడి మరో ఛార్జిషీట్ సిద్ధం

ఢిల్లీ మద్యం స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ త్వరలోనే మరో తాజా చార్జిషీట్ దాఖలు చేయనుంది. సంబంధిత మనీలాండరింగ్ వ్యవహారాలలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్లకుంట్ల కవిత ఇతర నిందితులపై మరిన్ని నేరాభియోగాలను పొందుపరుస్తూ ఈ ఛార్జిషీట్ దాఖలు చేస్తున్నట్లు అధికారవర్గాలు గురువారం తెలిపాయి. శుక్రవారమే కేజ్రీవాల్‌కు బెయిల్ ఇచ్చే విషయంలో సుప్రీంకోర్టు కీలక రూలింగ్ వెలువరించనుంది. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్, కవితలపై తాజా ఛార్జిషీట్ దాఖలు ఈ కేసుకు సంబంధించి కీలక మలుపు కానుంది. ఈ మద్యం కేసులో పలువురు రాజకీయ నాయకులు నిందితులు అయ్యి, జైలు పాలయిన దశలో దేశవ్యాప్తంగా పలు సంచలనాలకు దారితీస్తోంది. కాగా తాజా ఛార్జిషీట్‌లో ఈసారి ఇడి ఏకంగా మొత్తం ఆమ్ ఆద్మీపార్టీనే నిందిత పాత్రలో చేర్చనుందని, ఈ క్రమంలో పార్టీకి చెందిన పలు ఆస్తులను అటాచ్ చేయనుందని వెల్లడైంది.

**హైకోర్టులో కవిత బెయిల్ విచారణ నేడే :** మనీలాండరింగ్ కేసులో నిందితురాలైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కె కవిత బెయిల్ కోసం గురువారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ శుక్రవారం (నేడు) న్యాయమూర్తి స్వర్ణ కాంత శర్మ ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణకు చేపడుతుంది. తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు వెలువరించిన రూలింగ్‌ను కవిత హైకోర్టులో సవాలు చేశారు.

# మోడీది ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్

(మొదటి పేజీ తరువాయి)..



కోట్ల అప్పులు చేశారని వివరించారు. ఇంత అప్పులు చేసినా దేశం నుంచి ఎగుమతులు నిలిచిపోయాయని, విదేశీమారక నిల్వలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం దేశంలోని దళితులకో, గిరిజనులకో, మైనారిటీలకో.. ఒక్క మంచి పని అయినా చేసిందా అంటూ ప్రశ్నిస్తూ.. కార్పొరేట్లకు మాత్రం రూ.15లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిందని తెలిపారు. ఆయన వ్యవసాయ వ్యతిరేక చట్టాలు తెస్తే వాటి రద్దు కోసం పోరాడిన 750 మంది రైతులను ఢిల్లీ గడ్డ మీద పొట్టన బెట్టుకున్నారని, తీరా పంజాబ్ ఎన్నికలు రాగానే క్షమాపణలు చెప్పి దొంగలా ఓట్లు అడుక్కున్నాడని విమర్శించారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారని, వాళ్లు నాలుగు రూపాయల పని కూడా చేయలేదని అన్నారు. ఇక్కడ గెలిచిన బండి సంజరు పైసా పని చేయకపోగా ఏనాడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. ఎంతసేపు మతవిద్వేషపు మాటలు తప్ప.. ఆయన భాష ఏదో కూడా అర్థం కాదని అన్నారు. గటువంటి వ్యక్తిని మళ్లీ గెలిపిద్దామా? అంటూ ప్రశ్నించారు. కరీంనగర్ చైతన్యవంతమైన గడ్డ అని, ఇక్కడి మేధావులు, విద్యావంతులు, యువకులు ఆలోచన చేయాలని, మంచి చేసే పార్టీని, నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు.

### కాంగ్రెస్ పనేందో తేలిపోయింది..

మొన్నటి ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు కలిపి మరో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పనితీరు ఏందో ఈ ఐదు నెలల కాలంలోనే తేలిపోయిం దని కేసీఆర్ అన్నారు. నోటికెన్ని వస్తే అన్ని వాగ్దానాలిచ్చి మోసం చేసిందన్నారు. కండ్లెదుటే కరెంటు పోతోందని, 365 రోజులూ సజీవ జలధారగా ఉన్న 200కిలోమీటర్ల గోదావరి ఎండిపోవడం, మిషన్‌భగీరథ నీళు రాకపోవడం చూస్తుంటే ప్రజల కోపానికి ఈ పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ గవర్నమెంట్ ఉంటుందా? ఊడుతుందా? తేల్వకుండా ఉన్నదన్నారు. మహిళలకు ఆర్టీసీ ఫ్రీ స్కీమ్ చూస్తుంటే సర్కస్ ఆటలా మారిందని, మహిళలు జుట్టుపట్టుకుని కొట్లాడుకునే స్థితికి తెచ్చారని అన్నారు. రైతులకు ఏనాడూ కష్టం రాకుండా కంటికి రెప్పలా తాము కాపాడుకుంటూ వస్తే.. రేవంత్‌రెడ్డి సర్కారు వాళ్లను అష్టకష్టాలు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ మహిళలకు రూ.2500 ఇస్తున్నామని చెప్పారని, ఎవరికైనా ఆ డబ్బులు అందాయా? అని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరారు. ఇప్పటికే తన సర్వేలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ 8శాతం ముందంజలో ఉన్నారని, ఈనెల 13న ఇదే ఉత్సాహాన్ని చూపి బీఆర్ఎస్‌కు మంచి మెజార్టీ ఇచ్చి వినోద్‌ను పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ రోడ్‌షోలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా?

**రాజ్యాంగ సంస్థలాన్ని హోం శాఖ మంత్రి ఆధీనంలో నే పనిచేస్తుంటాయి**

**రాహుల్ గాంధీ ఫోర్జరీ సంతకం పత్రాలను క్షణంలో తెప్పించుకోగలరు ?**

**తెచ్చుకో లేని అసమర్థ కేంద్ర హోం శాఖ మంత్రివా లేక హోంగార్డు వా?**

**నాపై చేసిన ఆరోపణలను నిరూపించకపోతే బరి నుండి తప్పుకుంటావా??**

**బహిరంగ చర్చకు వస్తావా..ఓటమిని అంగీకరిస్థావా బూర నర్సయ్య గౌడ్?**

**దేశవ్యాప్తంగా కుల మతాల మధ్య వైశాల్యాలను రెగల్చడమే బిజెపి పనియా?**

**తమ అభ్యర్థి ఓటమి భయంతో భువనగిరి బిజెపి నాయకులు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ ను హోం శాఖ మంత్రి చదువుతారా?**




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయాలలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ప్రజల స్వేచ్ఛను రాజ్యాంగ పరంగా ప్రజలకు సంతరించిన హక్కులను హరింపజేస్తూ, రాజ్యాంగపరంగా ప్రజలకు సంతరించుకు ప్రజాస్వామ్య పరిరక్షణ,హక్కులను హరింప చేస్తూ వాటిని సొంత జేబు సంస్థలుగా మార్చుకొని, దేశ ప్రజలను నాయకులను గత 10 సంవత్సరాలుగా భయభ్రాంతులకు గురిచేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తమకు కావాల్సిన సమాచారాన్ని చిటికెలో తెప్పించుకునే సామర్థ్యం కలిగిన కేంద్ర హోం శాఖ మంత్రి అవగాహన లేని తన పార్టీ కార్యకర్తలు రాసి ఇచ్చిన స్క్రిప్టు ను చదివేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి వా లేక హోంగార్డ్ వా అన్న అనుమానాలు ప్రజలలో కలుగుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అం డెం సంజీవరెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశాల్లో పాల్గొని గురువారం మాట్లాడారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించేందుకు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, పరువు ప్రతిష్టలను దిగజార్చే విధంగా ఆయన చేసిన ఆరోపణలపై వారు స్పందించారు..రెండు దశాబ్దాల పాటు ఎన్ఎస్ఐ కార్యకర్తగా యువజన కాంగ్రెస్ కార్యకర్తగా, పలు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పనిచేసిన తనను అధిష్టానం తన రాయలటీని నచ్చి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా తనను ప్రతిపాదించిందని చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. విద్యావంతుడైన బూర నర్సయ్య గౌడ్ రాజకీయ లబ్దికోసం దిగజారి ఎదుటి వ్యక్తి త్వం గురించి విమర్శించడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. నీ బ్యాక్ గ్రౌండ్ గురించి మాట్లాడాలంటే సమయం సరిపోదన్నారు. కేంద్రం హోం శాఖ మంత్రి అమిషా తమ బిజెపిలో నెలకొని ఉన్న కుమ్ములాటల ఫలితంగా పార్లమెంటు ఎన్నికల్లో సొంత బిజెపి అభ్యర్థులు దొరకక పక్క పార్టీ జంపుజిలానీల అభ్యర్థులను తమ పార్టీలో కలుపుకొని టికెట్లు ఇచ్చి బరిలో దింపుతున్నారాన్న విషయం తెలియదా అని చామల ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమం పేరుతో టిఆర్ఎస్ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచే, మరో మారో కాంగ్రెస్ అభ్యర్థి పై ఓడిపోయి తన రాజకీయ జీవితం కనుమరుగైతున్న సమయంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పార్టీ మారిన బూర నర్సయ్య గౌడ్ ఇతరుల వ్యక్తిత్వంపై ప్రశ్నించే హక్కు లేదని చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ మంజూరు చేస్తే తన స్వార్థం కోసం ఎయిమ్స్ ప్రత్యేక అభివృద్ధి చెందకుండా నిర్వీర్యం చేసిన చరిత్ర నీది కాదా అని చామల ప్రశ్నించారు. తన పార్లమెంట్ సభ్యుడిగా పదవీకాలంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో బోర నర్సయ్య గౌడ్ చేసిన అభివృద్ధి పై పలుమార్లు తాను వైట్ పేపర్ జారీ చేయమని, బహిరంగ చర్చకు సిద్ధమని విసిరిన సవాలును స్వీకరించకుండా అ సందర్భ వ్యాఖ్యలు చేయడం శోభనీయం కాదని శ్యామల హెచ్చరించారు. డాక్టర్ బూర నర్సాయ్య గౌడ్ బిజెపి అభ్యర్థిగా కాకుండా ఇంకా టిఆర్ఎస్ అభ్యర్థిగా వ్యవహరించడం ఆయన అనైతిక వ్యక్తిత్వానికి నిదర్శనం అని శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్, నేపథ్యం లేని నీవు మీ స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపిలో చేరడంతో నీ వ్యవహార శైలి నచ్చని పార్టీ సీనియర్ నాయకులు మీరు జరిపే ప్రచారంలో ఎందుకు తోడుగా ప్రచారంలో పాల్గొనడం లేదని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఆరువు తెచ్చుకున్న బిజెపి సిద్ధాంతాలను అలవర్చుకోలేక పోయిన నీవు కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రతి ఒక్కరి దైవమైన దేవుడు శ్రీ రామచంద్రుదిని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజించే దేవుడన్న విషయం బూరకు తెలియదా అని చామల ప్రశ్నించారు. భార్యలను మార్చే నీవు కలియుగ దైవమైన శ్రీరామచంద్రుడి గురించి మాట్లాడే ముందు తన గురించి ఆలోచించుకోవాలని చామల హెచ్చరించారు. ముఖాముఖి చర్చలకు సిద్ధమైతే ఎవరి క్యారెక్టర్ ఏంటో స్పష్టమవుతుందని హితవుపలికారు. నీవు చేపట్టిన ప్రచార కార్యక్రమాలలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బిజెపి అభ్యర్థులు ఎందుకు నీ వెంట ప్రచారం చేయడం లేదని ప్రజలకు వివరించాలని ఆయన హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పదవి కాలంలో గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని ప్రజలకు ఎందుకు వివరించ కుండ కేవలం కులాలు, మతాలను ప్రస్తావిస్తూ వారి మధ్య వైశమ్యాలను రెచ్చగొడుతూ లబ్ధి పొందాలని చూస్తున్నారని , కానీ కాంగ్రెస్ , నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## నేడు రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

పార్లమెంటు ఎన్నికల ప్రచార ఘట్టం చివరి దశకు చేరుకున్న తరుణంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ నెల 10 శుక్రవారం మరోసారి రాష్ట్రానికి రానున్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రధాన మంత్రి పాల్గొని ప్రసంగించే భారీ బహిరంగ సభ నిర్వహణకు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలతో కలిపి ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఈ భారీ సభలో ప్రధాన మంత్రి సాయంత్రం 5.30 నుంచి 6.20 వరకు పాల్గొంటారు. బహిరంగ సభ ముగిసిన అనంతరం 6.40కి బేగంపేట విమానాశ్రయం నుంచి భువనేశ్వర్‌కు బయలుదేరి వెళతారు. మోదీ సభ విజయవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులు భారీగా జనసమీకరణ చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులకు జన సమీకరణ చేపట్టే బాధ్యతను అప్పగించారు. ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ముందు ప్రధాని కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు నారాయణపేటకు చేరుకుని అక్కడ జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 5.10కి హైదరాబాద్ చేరుకొని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకానున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ తదితరులు ఎల్బీ స్టేడియంలో ప్రధాని పాల్గొనే సభ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. కాగా హైదరాబాద్‌లోని ప్రతి గల్లీ నుంచి రేపు ఎల్బీ స్టేడియంకు తరలి రావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.



హైదరాబాద్‌కు సమీపంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధి నుంచి పార్టీ కార్యకర్తలు, యువత ఎల్బీ స్టేడియంకు రావాలని అన్నారు. కార్యకర్తలు అందరూ తమ బూత్‌ల పరిధిలోని ప్రజలు అందరిని బహిరంగ సభకు తీసుకురావాలని కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066